# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## పత్రికా ప్రకటన

## మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ 14 మంది నిందితులకు

## 03 రోజులు ట్రాఫిక్ విధులు

ది.21.03.2017 తేదిన మద్యం సేవిచి వాహనం నడుపుతున్న వారిపై శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ వారి అద్వార్యములో ప్రత్యేక తనికీలు నిర్వహించినారు. ఈ తనికీలలో పట్టుబడ్డ 14 మంది నిందితులను 2 మరియు 4 వ ట్రాఫిక్ పోలీసువారు విజయవాడ గౌరవ 3 వ మెట్రో పాలిటన్ న్యాయస్తనంలో ప్రవేశపెట్టగా ఈ 14 మంది నిందితులకు గౌరవ న్యాయమూర్తి మోటార్ వాహనముల చట్టం 1988 క్రింద సెక్షన్ 185 ప్రకారం 1000 రూపాయలు జరిమానా మరియు 03 రోజులు ట్రాఫిక్ విదులను విదించారు.

ది.22.03.2017 నుండి 24.03.2017 వరకు నిందితులకు ట్రాఫిక్ రూల్స్ మరియు సిగ్నల్స్ పై ట్రైనింగ్ ఇచ్చి, విజయవాడ సిటీలోని అన్ని ముఖ్య ట్రాఫిక్ జంక్షన్ లలో ఉదయం 08 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 04 గంటలనుండి రాత్రి 08 గంటల వరకు ట్రాఫిక్ విధులలో నియమించారు. 1. ఎం. రాజేష్ 2. సి.హెచ్.జనార్ధన్ 3. ఎస్. దుర్గ ప్రసాద్ 4. వి. శ్రీనివాస్ కుమార్ 5. పి. నాగ రాంకి 6. కే. రాజు 7. ఎస్. సాంబశివరావు 8. జే. శివనాగ 9. ఎస్. కే. బాష 10. సి.హెచ్.రాజశేఖర్ 11. షేక్ హనీఫ్ 12. సి.హెచ్.సత్యనారాయణ 13. ఎల్. వెంకట రామారావు 14. కే. శరత్ అను వారు ట్రాఫిక్ విదులు నిర్వహించారు.

శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ వారు మద్యం సేవించి వాహనములు నడపటం మోటార్ వాహనముల చట్టం 1988 ప్రకారం సెక్షన్ 185 ప్రకారం నేరమని, దీనికి 2000 రూపాయలు జరిమానా లేదా 6 నెలలు జైలు శిక్ష లేదా రెండును విదించబడును. 03 సంవత్సరముల కాలములో రెండవసారి మద్యం సేవించి పట్టుబడితే 02 సంవత్సరముల జైలు శిక్ష లేదా 3000 రూపాయలు జరిమానా లేదా రెండును విదించబడునని తెలిపారు. మద్యం సేవిచి వాహనం నడపటం నేరము మరియు ప్రమాదకరమని ప్రజలు సహకరించాలని కోరినారు. వరుసగా రూల్స్ అతిక్రమిస్తున్న వారిపై ఆధర్ నెంబర్ మరియు ట్రాఫిక్ డేటా ఆధారముగా కటిన చర్యలు తీసుకుంటామన్నారు ప్రత్రిక ప్రకటనలో తెలిపారు.

@@@